తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
27 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ఎర్లీబర్డ్‌కు మిగిలింది ఐదు రోజులే

- ఆస్తిపన్ను చెల్లించండి - 5 శాతం రాయితి పొందండి
- జిహెచ్ఎంసి కమిషనర్ డి. రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ ఏప్రిల్ 26, జనం సాక్షి :**
జిహెచ్ఎంసి కల్పించిన ఎర్లీబర్డ్ పథకానికి మిగిలింది ఐదు రోజులేనని కమిషనర్ డి. రోనాల్డ్ రోస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 30 లోపు ఆస్తిపన్నును చెల్లించి, ఎర్లీబర్డ్ పథకం కింద అన్ని ఆస్తులకు 5 శాతం పన్ను రాయితి పొందాలని సూచించారు. , కమిషనర్ చెప్పారు. ఆస్తిపన్నును ఆన్‌లైన్, సిటీజన్ సర్వీస్ సెంటర్లు, ఈ-సేవా కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని సర్కిల్ ,హెడ్ ఆఫీస్ లో ఉన్న సిటిజెన్ సర్వీస్ సెంటర్లు ఉదయం ,8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు చెల్లించవచ్చునని ఆయన తెలిపారు. అలాగే ఇంటి వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు కూడా నేరుగా ఆస్తిపన్ను చెల్లించి, రాయితితో కూడిన రశీదులను పొందాలన్నారుఅంటే కాకుండా ఆన్ లైన్ మై జి హెచ్ ఏం సి యాప్ ద్వారా అస్తి పన్ను చెల్లించే వెసులు బాటు ఉందన్నారు.. ఐటీ కంపెనీలు, మల్టీలేవల్ మాల్స్, స్టార్ హొటల్స్, వ్యాపా వినియోగించుకోవాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు.








## సీఆర్పీఎఫ్ విద్యార్థి అదృశ్యం

**జవహర్ నగర్, ఏప్రిల్ 26,జనం సాక్షి :**
ఇంటి నుంచి బయటకు వెళ్ళిన విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఎచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ లోని సీఆర్పీఎఫ్‌లో హనుమాన్ టేకలే, భార్య, పిల్లలతో కలిసి నివాసముంటు న్నారు. సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. హను మాన్ టేకలే పెద్ద కుమారుడు వైభవ్ హనుమాన్ బొల్లారంలోని కేంద్రీయ విద్యాలయంలో 10వ తరగతి వరకు చదువుకున్నాడు. ఈ నెల 25న వైభవ్ హనుమాన్ టేకలే(16) ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చేస్తున్నారు.

## ప్రమాదకరంగా సగం విరిగి వేలాడుతున్న చెట్టుకొమ్మ

**కాప్రా, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**
డి ఏ ఈ కాలనీ గేట్ ఎదురుగా మెయిన్ రోడ్ పై ప్రమాదకరంగా వేలాడుతున్న చెట్టుకొమ్మ. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్. కాప్రా మున్సిపల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వైపు వస్తుండగా డీఏఈ కాలనీ గేట్, బాలాజీ స్వీట్ హౌస్ ఎదురుగా గాలికి చెట్టు కొమ్మ విరిగి ఇప్పుడో అప్పుడో కింద పడేలా ఊగుతూ ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రధాన రహదారి పై విరిగిన చెట్టుకొమ్మ పడితే వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది కలిగి ఈసీఐఎల్ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది, దారి గుండా వెళ్లే పాదచారులపై పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని పాదచారులు కోరుతున్నారు.



## పల్లె పల్లెన ప్రతీ ఇంటికి మోడీ సంక్షేమం

ఢిల్లీలో మోడీ - భువనగిరిలో బూర నర్సయ్య
మంచాల, యాచారం మండలంలో బిజెపి ఇంటింటి ప్రచారం


3

## విద్యార్థులు శాస్త్రీయ అవగాహన సామాజిక స్పృహను పెంచుకోవాలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శివకుమార్

3

## చేవెళ్లలో ఎగిరేది బిజెపి జెండానే..

- కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా
- మహేశ్వరం నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్ర

**మహేశ్వరం, (జనంసాక్షి) :**
సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ పై బిజెపి జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల మిగితా 2లో



## స్క్రూటినీలో 77 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

- మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానానికి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్లు దాఖలు
- 37 అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే ఆమోదం



3

# శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ నాగదేవాలయ ప్రతిష్టాపన



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26 ( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ ఏ బ్లాక్ కాలనీలోని ఆలయంలో నిర్వహించిన విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తితో మానసిక ప్రశాంతతో పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు.

తెలంగాణ ప్రాంతంలో అమ్మవార్లను పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, కమలాకర్, చిన్న చౌదరి, బాబి తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**మల్కాజిగిరి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల సహకారంతో నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి లోని జెజె నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశా ఎట్టిన 6 సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.

## ప్రాపర్టీ టాక్స్ పై రిబిట్ ఈ నెల 30 వరకు మాత్రమే



**కమిషనర్ డి. ప్రదీప్ కుమార్**

రాజేంద్రనగర్ ఏప్రిల్ 26(జనం సాక్షి) మణికొండ మున్సిపల్ ప్రజలకు 2024-2025 సంవత్సరానికి గాను ప్రాపర్టీ టాక్స్ పై 5% రిబేట్ అనేది ఈ నెల 30వ తేదీన ముగుస్తుందని, ప్రభుత్వం కల్పించిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ డి. ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. తమ తమ ప్రాపర్టీ టాక్సు సులభతరంగా చెల్లించే విధంగా వెబ్సైటు పిఎంఎ. సిజిజి.జిఓవి.ఇన్/ సిడిఎంఎ-ఎఆర్బిఎస్/ సిడిఎంఎబిపిజి/పిటిఎంఐఎన్యు కు లాగిన్ అవ్వాలని తెలిపారు.

### వికాస్ రాజ్ ఐఏఎస్ అధికారికి

# వినతిపత్రం అందజేసిన శ్రీకాంత్



**కూకట్ పల్లి ఏప్రిల్ 26(జనంసాక్షి):** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఐఏఎస్‌ని కలిసిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్మారపు శ్రీకాంత్. ఈ నెల 18 తేది నాడు రాష్ట్ర ఎన్నికల సంఘంకు శ్రీకాంత్ జెఎన్‌టియూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం యొక్క కాలేజీల తనిఖీ ప్రక్రియ అపమని వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్ర విద్యా శాఖ ప్రధాన కార్యదర్శికి తగు చర్యలు తీసుకోమని ఉత్తర్వులు ఇచ్చింది కానీ రాష్ట్ర విద్యా శాఖ అందుకు స్పందించలేదు విద్యా శాఖ ఉప కార్యదర్శి సుధారాణి స్పందించకుండా దురుసు సమాధానం ఇచ్చి ఒక దళితుడైన సర్మారపు శ్రీకాంత్ తో అసభ్య పదజాలం తో మాట్లాడడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ దృష్టి కి తీసుకెళ్ళి వెంటనే తమ వినతి పత్రం కు స్పందించేలా రాష్ట్ర విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం ని ఆదేశించాలని మరియు ఒక ప్రభుత్వ అధికారిగా కాకుండా ఒక కులపరమైన వ్యక్తి లాగా ప్రవర్తించిన సుధారాణి ఉప కార్యదర్శి పైన శాఖ పరమైన చర్యలను తీసుకోవాలని వికాస్ రాజ్ కి తెలిపేయడం జరిగింది. ఎన్నికల సంఘం కు వినతి పత్రం ఇచ్చిన వార్త వచ్చిన తరువాత కూడా జె ఎన్ టి యూ ఆచార్యులు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల తనిఖీల్లో లక్షల రూపాయలు తీసుకోవడం గమనార్హం ఇక పైన నైన రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాలని దర్మారాపు శ్రీకాంత్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరుతున్నారు.

## జిఆర్ఆర్ గెలుపే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలి



**చేవెళ్ల, ఏప్రిల్ 26 (జనంసాక్షి)** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కందాడ మాజి సర్పంచ్ అరుంధతి సాయిరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం అల్లవాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలవుతాయన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్‌రెడ్డిని గెలిపించుకుంటే చేవెళ్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పార్లమెంట్ లో ప్రజల కోసం కొట్లాడే నాయకుడు రంజిత్ రెడ్డి అని, ఆయన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యాలాల మహేశ్వర్ రెడ్డి, బండారి వెంకటరెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో చేవెళ్ల గడ్డ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం



**చేవెళ్ల,ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో చేవెళ్ల గడ్డ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, చేవెళ్ల మండల మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ళ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామములో చేవెళ్ల పార్లమెంట్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు నకు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారెంటిలను పూర్తిగా అమలు చేయకుండానే మళ్లీ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ఎస్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల చింటు, మాజి సర్పంచ్ శివా రెడ్డి, వై కృష్ణా, రామ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

### కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



**దోమ ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో పాలేపల్లి క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....క్రీడల్లో పాల్గొనే వారు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడల్లో పాల్గొంటేనే ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు.ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు.మారుతున్న కాలానుగుణంగా ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈనేపథ్యంలో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు క్రీడలు లేదా వాకింగ్, వ్యాయామం అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్, గోవర్ధన్, మణికంఠ, శ్రీనివాస్, శ్రీకాంత్, అంజి, దస్తయ్య, ఫారూక్, నర్సింలు,దత్తు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్16(జనంసాక్షి):** యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో గొల్ల కేతమ్మ శ్రీ భ్రమ రాంభా సమేత మల్లికార్జున స్వామి ఎల్లమ్మ దేవత చౌడమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శ్రీ శ్రీ ఆచార్య పరిశుద్ధానంద స్వామి, రేవల్లి రాజు శర్మ, అరవింద్ శర్మల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వన్నవాడ అరుణ పాండురంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వరప్రసాద్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు లక్ష్మారెడ్డి,బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, నాయకులు జంగయ్య యాదవ్, రాజు యాదవ్, శ్రీశైలం, మాధవ చరి, జగదీష్, నందు, గణేష్, చిత్తారి , పవన్ తదితరులు పాల్గొన్నారు

## తుక్కుగూడలో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం

### అభివృద్ధితో పాటు మరిన్ని సౌలతులు అందుబాటులోకి రావాలి - అందెల శ్రీరాములు



**మహేశ్వరం ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** నూతనంగా ఏర్పాటు చేసిన KSG పెట్రోలు బంక్ ను ప్రారంభించారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కంటెస్టేడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు. తుక్కుగూడ - శంషాబాద్ ఎయిర్ పోర్టు రోడ్డులో ఏర్పాటు చేసిన బంక్ లో ప్రత్యేక పూజలు చేసి... యజమాని కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు అందెల. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ప్రాంతంలో అనేక సంస్థలు రావటం సంతోషం వ్యక్తం చేశారు శ్రీరాములు యాదవ్.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కంటేకార్ మధుమోహన్, అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, ఫ్లోర్ లీడర్ ఎరుకల శివకుమార్ గౌడ్, కౌన్సిలర్లు రాజమోనిరాజు, జాపాల సుధాకర్, బోధ యాదగిరిరెడ్డి, స్వామి గౌడ్, బాలరాజు, ఆంజనేయులు, శివప్రసాద్ రెడ్డి, రాజు, గజ్జల బాలరాజు, గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ సహ బీజేపీ, బీజేవైఎం నాయకులు, బంక్ యాజమాన్యం కళ్లెం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### వివాహ వేడుకల్లో పాల్గొన్న

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

**శామీర్ పేట్ (జనం సాక్షి ):** శామీర్ పేట మండల పరిధిలో శుక్రవారం పలు పెళ్లి వేడుకల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ తో పాటు నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్, హజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజీబుద్దీన్, మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, ఎంపిటిసి దపు సాయి బాబా, నర్ల రమేష్ యాదవ్, మహ్మద్ ఇర్ఫాన్,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు శాస్త్రీయ అవగాహన

# సామాజిక స్పృహను పెంచుకోవాలి






**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శివకుమార్**

**కాప్రా, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**
జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం 2వ రోజు శిక్షణలో భాగంగా స్థానిక శ్రీమేధా విద్యా మందిర్ హై స్కూల్ ఈసీఐ ఎల్‌లో శాస్త్రీయ అవగాహన పై శివకుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచన పెంచుకోవాలని తద్వారానే మునుముందు తను అభివృద్ధి పదంలోకి దూసుకెళ్లే గలరని అన్నారు. అన్ని వేళల రుజువుకు నిలబడే దాన్ని శాస్త్రీయ ఆలోచన అంటామని, ఒక్క విషయం ఏ ప్రదేశంలోనైనా, ఏ సమయంలోనైనా, ఒకేవిధమైన ఫలితాన్ని పొందగలిగే దాన్ని రుజువుకు నిలబడింది అనగలం దానిని శాస్త్రీయ ఆలోచన అంటాం అన్నారు. ఒక విధంగా చెప్పాలంటే మూఢనమ్మకాల వ్యతిరేక ఐతే శాస్త్రీయ ఆలోచన, మనకు వర్షాలు ఎలా పడతాయి అనే విషయం ప్రతి విద్యార్థికి తమ పాఠ్య అంశాల ద్వారా తెలుసు, కానీ నేటికీ వర్షాలు సరిగ్గా పడకపోతే కప్పలకు పెళ్లిళ్లు చేయడం గాడిదలను ఊరేగించడం వంటి మూఢనమ్మకాలను నమ్ముతున్నారు. మనం పర్యావరణాన్ని నాశనం చేస్తూ అడవులను నాశనం చేస్తూ వాతావరణంలో అనేక మార్పులను మనమే కల్పిస్తూ వర్షాలు రాకుండా మనం బాధ్యులను అవుతున్నాం. కానీ వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనకు నేర్పిన చెప్పకుండా ఈ మూఢ నమ్మకాలను ఇంకా నమ్మడం అవివేకం, అశాస్త్రీయం. వీటిని అరికట్టాల్సిన అవసరముంది, అలానే వర్షాల కోసం అడవులను పెంచడం, పచ్చదనాన్ని పెంచడం, వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం తెలిపేది శాస్త్రీయ విజ్ఞానం శాస్త్రీయ అవగాహన. నేడు మూఢనమ్మకాలు ఊర్లో కే పరిమితం అనుకునే వాళ్ళం కానీ నేడు మెట్రో పట్టణాలలో కూడా వ్యాపించాయి, ఇలాంటి మూఢ విశ్వాసాలను మూఢనమ్మకాలను ప్రజల్లో విద్యార్థుల్లో తొలగించేందుకే జనవిజ్ఞాన వేదిక గత 34 సంవత్సరాలుగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో చైతన్యాన్ని పెంచుతుంది. ఈ వేసవి శిక్షణ శిబిరంలో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కోశాధికారులు టి శ్రీనివాస్, జెన్నీ, మల్కాజ్గిరి మండల ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, కప్రా మండల ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్లె పల్లె మోడీ ప్రతీ ఇంటికి మోడీ సంక్షేమం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**
భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం లోయపల్లీ, ఆంబోతు తండ, సత్యం తండ, కొర్రావానితండా, బోడకొండ తండ ఎల్లమ్మ తండ, రంగాపురం, చిదేడ్, దాత్ పల్లి గ్రామాలలో మండల అధ్యక్షులు పాండాల. జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. యాచారం మండలంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి, కొత్త అశోక్ గౌడ్, అర్జున్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాన్నే బాషయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, లోయపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, రాష్ట్ర, జిల్లా, మండల్ నాయకులు, అన్ని గ్రామాల భూత్ అధ్యక్షులు, ఎంపీపీ కొప్పు సుకన్య భాష, బిజెపి నాయకులు మర్రిపెల్లి అంజయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, కార్యకర్తలు,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# చేవెళ్ల ఎగిరేది బిజెపి జెండానే..

ప్రచారంలో భాగంగా ఆయన మహేశ్వరం నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, గాయత్రి నగర్, లెనిన్ నగర్, బడంగ్ పేట్ లోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేసేందుకు యావత్ భారతదేశం ఎదురు చూస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం కుటుంబాన్ని కూడా త్యాగం చేసి శ్రమిస్తున్న నరేంద్ర మోడీకి చేవెళ్ల ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. దేశ ఐక్యత, ప్రపంచశాంతి కోసం నరేంద్ర మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. భారతీయ జనతా పార్టీని ఓడించలేక ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యాయని అయినప్పటికీ నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విప్లవాత్మక నిర్ణయాలతో నరేంద్ర మోడీ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారని, ఆయన చిత్తశుద్ధి అంకితభావం కారణంగానే ఇవాళ భారతదేశ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్యారెంటీ ల పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం ద్వారా ప్రజలంతా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి బస్సు యాత్ర పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు.ల
ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

## స్క్రూటినీలో 77 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :
పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ ఎం.ఏస్ ప్రియాంక శుక్లా సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో రిటనింగ్ అధికారి గౌతమ్ నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానానికి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీ లో 77 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 37 అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే ఆమోదించడం జరిగిందిని తెలిపారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకే వెంచర్ల ఏర్పాటు

**రైతుల నుండి నిబంధనాల ప్రకారమే భూములు కొనుగోలు చేశాను.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి డెవలపర్స్ యజమాని బ్రహ్మచారి**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్26(జనంసాక్షి):**
ప్రభుత్వ నిబంధనాల ప్రకారమే రైతుల నుండి కొనుగోలు చేసి వెంచర్లు ఏర్పాటు చేశామని మొండిగౌరెల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి డెవలపర్స్ యజమాని బ్రహ్మచారి అన్నారు. శుక్రవారం రోజున యాచారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొండి గౌరెల్లి. చింతపట్ల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 77.83.84.85 లోఉన్న భూమిని భూ ,యజమానితోపాటు కాస్తుదారుల అందరి సమన్వయంతో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అట్టి భూమిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పర్మిషన్లు తీసుకొని వెంచర్ చేశామని ఆయన తెలిపారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా భాజపా ప్రచారం



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 26( జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి వెంకటేశ్వర కాలనీలో భాజపా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరి గౌతమి రెడ్డి , పార్టీ నాయకులతో, కార్యకర్తలు లతో గడపగడపకు భాజపా మేనిఫెస్టో లోని కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో 10 సంవత్సరాల నుండి అవినీతి రహితమైన పాలన అందిస్తూ, రోజుకు 18 గంటలు నిరామంగా శ్రమిస్తున్నాడని, గ్రామస్థాయి నుండి దేశ స్థాయికి అభివృద్ధి జరుగుతుందని, అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలంటే చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి మోదీ అవుతారని గడప గడపకు ఓటర్లను అభ్యర్థించారు.

## నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**చేవెళ్ల, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** షాబాద్ మండలం దామార్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్య అతిథిగా చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్ మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్య నారాయణ రెడ్డి, టీపీసిసి వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శులు సురేందర్ రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుపల్లి పెంటా రెడ్డి, సర్పంచ్ లింగం మంగలి చెన్నయ్య, పామెన నర్సింలు, చల్లా సంతోష్ రెడ్డి, ఆర్ శేఖర్, మద్దూరి మల్లేష్, నర్సింలు, బాలరాజు. బలవంత రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రాంరెడ్డి, నందు చారి, నారం రెడ్డి, శేఖర్ రెడ్డి, జంగా రెడ్డి, గణేష్, మల్లేష్, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్ధతుగా ప్రచారం



**మొయినాబాద్, ఏప్రిల్ 26(జనం సాక్షి) :**
శుక్రవారం నాడుభారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా వీరన్నపేట్ మోత్కుపల్లి చందానగర్ మరియు చిలుకూరు గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోర నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌద్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజ మల్లేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధికారం ప్రతినిధి మల్లెస్ మండల ఉపాధ్యక్షులు తోక పాండు, కృష్ణపురం రఘు, మండల నాయకులు ఇరుకుల విట్టల్, బూత్ అధ్యక్షులు కుమ్మరి రమేష్ థైదాల శ్రీనివాస్,రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### యంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా

## గుండాలలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**చేవెళ్ల, ఏప్రిల్ 26 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం నాడు మండల పరిధిలోని గుండాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల, గుండాల సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిపించాలని గుండాల గ్రామంలో ఇంటింటికీ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగుల బిడ్డకు భారీ మద్దతు

## 'నీలం' కోసం తరలొస్తున్న ఊరూవాడా, చిన్నాపెద్దా...

- గ్రామాల్లో అన్నివర్గాల ప్రజల నుంచి ఆదరణ
- సిద్దిపేటలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మధు ముదిరాజ్ ప్రచార జోరు





పటాన్‌చెరు/సిద్దిపేట, ఏప్రిల్ 26 (జనంసాక్షి) మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతిరోజూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్న ఆయన.. అన్నివర్గాల మద్దతు కూడగడుతున్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా మధు ప్రచారానికి పెద్దఎత్తున తరలివస్తున్నారు. మొదటిసారిగా సిద్దిపేటకు విచ్చే అభ్యర్థి నీలంకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టగా మంత్రి కొండా సురేఖ, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, గజ్వేల్ ఇంచార్జి నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డిలతో కలిసి నీలం ప్రచారం కొనసాగించారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా యువత ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సూచించారు. దేశంలో, రాష్ట్రంలో కొన్ని పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు.











### హరీష్ రావు అడ్డాలో నీలం మధు గెలుపు ఖాయం

#### సిద్దిపేట ప్రచార సభలో మంత్రి కొండా సురేఖ



మాజీ మంత్రి హరీష్ రావు అడ్డాలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత సిద్దిపేటలో బిఆర్ఎస్ పార్టీ మయం కాబోతుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన ప్రచార సభలో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారం ఉన్న నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఆ పార్టీలో చేర్చుకున్నారన్నారు. ఈసారి కూడా దొరల పాలన వస్తుందనుకున్నా బీఆర్ఎస్ వారి కల నెరవేరలేదన్నారు. ప్రజల సొమ్ము తిని రాష్ట్రాన్ని ఎండ అప్పులపాలు చేసి పోయారని విమర్శించారు. దేవుడు పేరుతో ప్రధాని మోడీ రాజకీయం చేసి కోట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## ఘనంగా నవీన ఆదర్శ హైస్కూల్‌లో 36వ వార్షికోత్సవ వేడుకలు

**కొడంగల్, ఏప్రిల్25 (జనంసాక్షి) :** కొడంగల్ నవీన ఆదర్శ హైస్కూల్‌లో 36వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ముఖ్య అతిథులకు ఆహ్వానం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. వార్షిక పరీక్షల ఫలితాలు వెల్లడించారు. ప్రైజులు, నోట్ బుక్స్ ప్రశంసాపత్రాలు విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్ శీలాదేవి మాట్లాడుతూ.. నవీన అంటే కొత్తదనం, ఆదర్శ అంటే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక పాఠశాల అని తెలియజేశారు. స్కూల్ ఫౌండర్ డి. వెంకటయ్య రిటైర్డ్





టీచర్ మాట్లాడుతూ.. 36 ఏళ్ల అనుభవంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఏకైక పాఠశాల నవీన ఆదర్శ హైస్కూల్ అని తెలియజేశారు. స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ.. ఈ స్కూల్‌లో చదివిన విద్యార్థులు డాక్టర్స్, ఇంజనీర్స్, టీచర్స్, పోలీస్, లాయర్స్, లెక్చరర్స్, బిజినెస్‌మెన్ అయ్యారని, మంచి ఉన్నత చదువులు చదివి అన్నిరంగాల్లో ముందున్నారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, అరుణ, నాగేంద్రమ్మ, అరుణ జ్యోతి, ఫాతిమా, సన్న, శకుంతల, మేహరాజ్, మహేందర్, సునీత, వేదవతి, జనార్ధన్ పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలారా తస్మాత్ జాగ్రత

- **బీజేపీ మూడోసారి అదికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఉండవ్..**
- **అందుకే కమలం పార్టీని ఓడించండి.. హస్తం గుర్తుకే ఓటేయ్యండి**
- **చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి**



**రంగారెడ్డి/చేవెళ్ల (జనంసాక్షి) :** బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ఇప్పుడున్న రిజర్వేషన్లన్నీ రద్దయిపోతాయని చేవెళ్ల లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా కాశాయ పార్టీ ఈ నిర్ణయం తీసుకోబోతోందని ఆయన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దేశంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యమానీ దళితులు, గిరిజనులు, ఇతర బడుగు బలహీన వర్గాల వారు, మహిళలు రాజ్యాంగబద్దంగా రిజర్వేషనల ఫలితాలను అనుభవిస్తున్నారని గుర్తుచేసారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే, పార్లమెంటు లో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్‌లను రద్దు చేయొచ్చని బీజేపీ భావిస్తోందని తెలిపారు. అందుకే ఈసారి 400కు పైగా ఎంపీ సీట్లు సాధిస్తామంటూ ఆ పార్టీ నేతలు ఉదరగొడుతున్నారని వివరించారు. అదే జరిగి బీజేపీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని మార్చటం ఖాయమనీ, దాంతో రిజర్వేషనులు ఇక మరిచి పోవాల్సిందేనని హెచ్చరించారు. అందువల్ల బీజేపీని ఎత్తి పరిస్థితుల్లోనూ ఓడించాలని రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలో చెయ్యి గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కండ్ల ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం



**దోమ ఏప్రిల్ 26(జనం సాక్షి) :** దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి పద్మమ్మ కొన్ని రోజుల క్రితం రెండు కళ్లు ఆపరేషన్ చేసుకున్నారు. కానీ అందులో ఒక కన్ను పూర్తిగా కోల్పోయింది. రెండో కన్ను నయం కాక చూపు లేక ఆమె తలకు బలమైన గాయం తగిలింది. అదేవిధంగా ఆమె కిడ్నీ కూడా బాగాలేదన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ఆమె వైద్య ఖర్చుల కోసం కుమారుడు శ్రీకాంత్‌కు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఆర్థిక సాయం అందించి,భరోసా కల్పించారు. కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్, లింగయ్య, శివ, శ్రీకాంత్, మహేందర్, రాములు పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**దోమ (జనంసాక్షి) :** దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ ఖాజామియా మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగి, గాయాలతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అతని ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని వైద్య ఖర్చుల కోసం భార్య బిస్మిల్లాకి ఆర్థిక సాయం అందించి, భరోసా కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్,లింగయ్య, శివ,శ్రీకాంత్,మహేందర్,రాములు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.